WWW.EPAPER.MAHAADAILY.COM
Follow: @ANNTELUGU
మహా పత్రిక
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం
19-08-2025 మంగళవారం





## ఆగని వర్షం..
## ఆరని భూమి...

3 లో

# జిల్లాలో యూరియా..
# కొరత లేదు

గతం కంటే అధికంగా 3250 మెట్రిక్ టన్నుల యూరియా రైతులకు సరఫరా

ప్రస్తుత అవసరాలకు మాత్రమే రైతులు యూరియా కొనుగోలు చేయాలి

- 15 రోజులకు ఒకసారి 2దఫాలుగా యూరియా చల్లితే మెరుగైన ఫలితాలు
- యూరియా సరఫరాపై టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన జిల్లా కలెక్టర్





6లో

జిల్లాలో సమృద్ధిగా యూరియా అందుబాటులో ఉందని, గత సంవత్సరం కంటే నేటికీ 3250 మెట్రిక్ టన్నుల యూరియా అదనంగా రైతులకు సరఫరా చేసామని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.కలెక్టరేట్ లోనీ తన ఛాంబర్ నుండి టెలి కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాలో యూరియా లభ్యత, సరఫరాపై సంబంధిత జిల్లా, మండల వ్యవసాయ అధికారులు, ఏఈఓలు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, మార్క్ ఫెడ్ అధికారులు, పోలీస్ అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ సమీక్షించారు.

- ఖమ్మం, మహా

### అభివృద్ధి పనుల్లో..
## నాణ్యత పాటించాలి

మండలంలో మంత్రి పొంగులేటి విస్తృత పర్యటన

హారతులతో స్వాగతం పలికిన మహిళలు

8 కోట్ల95 లక్షల రూపాయలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన



టేకులపల్లి మండలంలో ఎమ్మెల్యే కోరం కనకయ్యతో కలిసి రెవెన్యూ గృహ నిర్మాణ, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సోమవారం విస్తృతంగా పర్యటించారు. మండలంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు ఘనస్వాగతం పలికారు. మహిళలు హారతులతో స్వాగతం పలికారు. అనంతరం ముత్యాలంపాడు క్రాస్ రోడ్ వద్ద మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,ఎమ్మెల్యే కోరం కనకయ్య, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ లను కోరం సురేందర్ ఆధ్వర్యంలో గజమాలతో సత్కరించారు. పర్యటనలో భాగంగా మండలంలో 8 కోట్ల95 లక్షల రూపాయలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన నిర్వహించారు. పాత తండ- రాంపురం గ్రామాల మధ్య ఎత్తైన వంతెన నిర్మాణానికి 2 కోట్ల 50 లక్షల రూపాయలతో మంత్రి శంకుస్థాపన చేశారు.

- టేకులపల్లి మహా:

• వివరాలు 6లో

### అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులు
## నాణ్యతతో పూర్తి చేయండి

- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



6 లో

### గణేష్ మండపాల నిర్వాహకులు
## నియమ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలి

6 లో



## ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు

• లోపలి పేజీల్లో

### గిరిజన గూడేల..
## గోస తీర్చేది ఎవరు

వివరాలు5లో..

మహా పత్రిక
ANN తెలుగు

## కలెక్టర్ కార్యాలయం ముందు..

# వర్షంలో అంగన్వాడీల భారీ ధర్నా

- ప్రీ ప్రైమరీ, పీఎం శ్రీ విద్యను అంగన్వాడీ కేంద్రాలకై అప్పగించాలి
- ఐసీడీఎస్ ను బలోపేతం చేయాలి
- పోషణ్ ట్రాకర్ యాప్‌లో పేస్ క్యాప్చర్ ఎఫ్ఆర్ ఎస్ విధానాన్ని రద్దు చేయాలి
- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు బ్రహ్మచారి జిల్లా అంగన్వాడీ జిల్లా కార్యదర్శి జి.పద్మ డిమాండ్







**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్ట్ 18 (మహా):** ప్రీ ప్రైమరీ, పీఎం శ్రీ విద్యను అంగన్వాడీ కేంద్రాలకే అప్పగించాలని, విద్యాబోధన బాధ్యతను అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ కు ఇవ్వాలని, ఐసిడిఎస్ ను బలోపేతం చేయాలని .పోసన్ ట్రాకర్ యాప్ లో పేస్ క్యాప్చర్ (ఎఫ్ ఆర్ ఎస్) యాప్ ను రద్దు చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు బ్రహ్మచారి తెలంగాణ అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు జిల్లా కార్యదర్శి జి పద్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. యూనియన్ రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా సోమవారం స్థానిక కలెక్టర్ కార్యాలయం ముందు వర్షాన్ని సైతం లెక్కచేయకుండా భారీ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ డి డబ్ల్యు డి స్వర్ణలతలేనినా కి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ పై అధికారుల దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు .అంగన్వాడి జిల్లా అధ్యక్షులు ఈసం వెంకటమ్మ అధ్యక్షతన జరిగిన సభలో సిఐటియు అధ్యక్షులు బ్రహ్మ చారి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఐసిడిఎస్ను, విద్యారంగాన్ని నిర్వీర్యం చేయడం కోసం నూతన జాతీయ విద్యా విధానాన్ని తీసుకొచ్చిందని దీనివల్ల రాబోయే కాలంలో అంగన్వాడీ వ్యవస్థ క్రమేణ రద్దు అవుతుందని వారు తెలిపారు. ప్రీ ప్రైమరీ, పీఎం శ్రీ, ఇంగ్లీష్ మీడియం విద్య పేరుతో ఐదు సంవత్సరాల లోపు పిల్లలను విద్యాశాఖకు అప్పగించడం సబబు కాదని, విద్యాబోధన బాధ్యతను అంగన్వాడీలకు మాత్రమే ఇవ్వాలని వారు కోరారు. ఆరు సంవత్సరాల లోపు పిల్లలకు విద్య తోపాటు, పౌష్టికాహారాన్ని అందిస్తూ మానసిక, శారీరక అభివృద్ధికి గత 50 సంవత్సరాలుగా పాటుపడుతున్న అంగన్వాడి వ్యవస్థను నిర్వీర్యం చేయడం కోసం ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని ఈ విధానాన్ని తక్షణం మార్చుకొని అంగన్వాడీలకే అదనపు వేతనం చెల్లించి, పీఎం శ్రీ, ప్రైమరీ స్కూల్లో బాధ్యతను వారికి అప్పగించాలని కోరారు. అలాగే బిఎల్ఓ తదితర అదనపు పనులను అప్పగించడం మానీవేసి విద్యాబోధన మాత్రమే వారికి కేటాయించాలని డిమాండ్ చేశారు. ఐసిడిఎస్ శాఖకు ప్రభుత్వ నిధులను పెంచి మౌలిక వసతులు కల్పించాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో ఖాళీగా ఉన్న అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. 2జి సెల్ ఫోన్లు ఇచ్చి యాప్ లన్ని అందులో చేయమనడం అధికారులు బెదిరించడం సరినది కదనీ అన్నారు పోసన్ ట్రాకర్ పేస్ క్యాప్చర్ ( ఎఫ్ ఆర్ ఎస్) యాప్ ను రద్దుచేయాలిను. నాణ్యానాతతో కూడిన 5గ ఫోన్లు ఇవ్వాలని నెట్ సౌకర్యం ట్యాబులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కె సత్య అంగన్వాడి జిల్లా నాయకులు విజయ, శీలా, కళావతి, రాధకుమారీ భానుశ్రీ, కృష్ణవేణి, హేమలత, సారమ్మ, పాతిమా, శైలజ, సావిత్రి, వీరభద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

## తల్లాడలో ఘనంగా సర్దార్ పాపన్న గౌడ్ జయంతి వేడుకలు



**తల్లాడ, ఆగస్టు 18 (మహా) :** సర్వాయి సర్దార్ పాపన్న గౌడ్ 375 వ జయంతి వేడుకలను సోమవారం తల్లాడలో గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి గౌడ సంఘం నాయకులు నాసగోని సురేష్ బాబు పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం సురేష్ బాబు మాట్లాడుతూ సర్దార్ పాపన్న గౌడ్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్దార్ పాపన్న గౌడ్ జిల్లా అధ్యక్షులు రావుల గోపిగౌడ్, గౌడ్ సంఘం నాయకులు మొక్కా బసవయ్య, మొక్కా కృష్ణార్జున్, ముత్యాల సత్యం, కొంగల దాసు, రామకృష్ణ, గుండ్ల రాగా, తదితరులు పాల్గొన్నారు.

## 33 కెవి విద్యుత్ లైన్ ప్రారంభం



**చింతకాని, మహా :** ముదిగొండ మండలంలోని పమ్మి నుంచి చింతకాని మండలం నాగులవంచ విద్యుత్ స్టేషన్ వరకు 33 కెవి విద్యుత్ లైన్ ఏర్పాటు పనులకు విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు శ్రీకారం చుట్టారు. నాగులవంచ గ్రామంలో సోమవారం జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులంతా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, కొత్తగా ఏర్పాటు చేసిన 33 కెవి విద్యుత్ లైన్ ద్వారా నాగులవంచ, చింతకాని, పందిళ్లపల్లి సబ్‌స్టేషన్ల పరిధిలోని గ్రామాలన్నీ అదనపు విద్యుత్ సౌకర్యం పొందనున్నాయి అని తెలిపారు. ఇప్పటి వరకు ఖమ్మం లేదా మధిర నుంచి సరఫరాలో అంతరాయం ఏర్పడిన సందర్భాల్లో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఇకపై పమ్మి నుంచి వచ్చే ఈ కొత్త లైన్ ద్వారా నిరంతర విద్యుత్ సరఫరా అందుబాటులో ఉంటుందని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్. ఈ. ఇనుగుర్తి శ్రీనివాసాచారి, డి. ఈ. నంబూరు రామారావు, భద్ర పవర్ ఏ. డీ. ఈలు తిలక్, కిరణ్ చక్రవర్తి, ఏ. ఈలు ఉమామహేశ్వరి, చావా శ్రీధర్, లైన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు, లైన్మెన్లు రమేష్ కుమార్, కిషోర్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## భాగ్యనగర్ తండాలో..

# కళకళలాడిన తీజ్ ఉత్సవాలు

**ముఖ్య అతిథిగా పాల్గొన్న హేమలత బాలాజీ నాయక్**

**గిరిజనుల ఆత్మీయ ఆతిథ్యం మధ్య ఘన స్వాగతం**



సంప్రదాయ నృత్యాలతో ఆత్మీయంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా హేమలత బాలాజీ నాయక్ మాట్లాడుతూ గిరిజన సంస్కృతి, సంప్రదాయాలు మన దేశానికి గర్వకారణమని కొనియాడారు. ఈ సమాజంలో మేము గిరిజనులుగా పుట్టడం అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు. గిరిజనుల ఆచారాలను కాపాడుకోవాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు. తీజ్ పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ ఈ పండుగ గిరిజన మహిళలకు మరింత శక్తిని, ఆనందాన్ని ఇవ్వాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం తరువాత స్థానిక నాయకులు, ప్రజలతో కలిసి కాసేపు ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే ముఖ్య అనుచరుడు సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులుగుగులోత్ భద్రు రాందాస్, మహేష్, ఉపేందర్, వెంకటేష్, పోలంపల్లి గ్రామ పంచాయతీ ఇంద్రమ్మ కమిటీ సభ్యులుగుగులోత్ కళ్యాణ్, గుగులోత్ నవీన్, లాకావత్ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## జ్వరంతో 6 ఏళ్ల బాలుడు మృతి

**కొనిజర్ల, మహా :** కొనిజెర్ల మండలంలోని గుబ్బగుర్తి గ్రామానికి చెందిన 6 సంవత్సరాల బాలుడు బలమల వినయ్ అస్వస్థతతో మృతి చెందాడు. వివరాల ప్రకారం, ఆగస్టు 13న గ్రామ ఆశా కార్యకర్త, ఏఎన్ఎం గృహ సందర్శనలో భాగంగా వినయ్ ఇంటికి వెళ్లారు. ఆ సమయంలో బాలుడు జ్వరంతో బాధపడుతున్నాడని తల్లిదండ్రులు తెలిపారు. వెంటనే అతన్ని కొనిజెర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి (పి. హెచ్. సి. ) తీసుకురావాలని సూచించారు. అయితే తల్లిదండ్రులు పి. హెచ్. సి. కి రాకుండా, నేరుగా ఖమ్మంలోని ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకువెళ్లారు. ప్రైవేట్ ఆసుపత్రిలో పూర్తి స్థాయి చికిత్స చేయకుండానే మరొక రెండు ఆసుపత్రులకు తరలించారు. చివరికి ఒక ప్రైవేట్ వైద్యుడు పరిస్థితి విషమించడంతో వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించాలని సిఫారసు చేశారు. అయినప్పటికీ, వినయ్‌ను అక్కడికి తీసుకెళ్లకుండా ఖమ్మంలోనే చికిత్స కొనసాగించారు. ఈ క్రమంలో బాలుడు ఆగస్టు 16వ తేదీ ఉదయం 11. 45 గంటలకు మృతి చెందినట్లు కొనిజెర్ల పి. హెచ్. సి. వైద్యులు తెలిపారు. వైద్యుల ప్రాథమిక నివేదిక ప్రకారం, మైల్డ్ హెపాటో స్ప్లినోమెగాలి, మినిమల్ అసిటెస్ ఇన్ పెల్విస్ అనే సమస్యలతో బాధపడిన బాలుడు ప్రాణాలు కోల్పోయినట్లు స్పష్టం చేశారు.

## దారి సౌకర్యం కల్పించండి



**జూలూరుపాడు, ఆగస్టు 18, (మహా) :** పంటచేలకు వెళ్లడానికి దారి సౌకర్యం కల్పించాలని కోరుతూ సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నాయకులు రైతులతో కలిసి స్థానిక తహశీల్దార్ టి శ్రీనివాస్ కి వినతి పత్రాన్ని సోమవారం అందజేశారు. మండల పరిధి గుండ్లరేవు గ్రామానికి చెందిన రైతులు వారి పంట పొలాలకు వెళ్లడానికి రాంపురం గ్రామం పక్కనున్న ఆర్ఓఎఫ్ఆర్ లైన్ మధ్యలో ఉన్న పాత దారి నడవడానికి అసౌకర్యంగా ఉన్నందున ఆ దారిని రైతులు పంట పొలాలకు వెళ్లడానికి అనుకూలంగా రెవిన్యూ అధికారులు హద్దులు చూపెట్టాలని కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో పార్టీ డివిజన్ కార్యదర్శి జాటోత్ కృష్ణ, టీయూసీఐ జిల్లా ఉపాధ్యక్షుడు ఎదులాపురం గోపాలరావు, ఏఐయుకేఎస్ డివిజన్ కార్యదర్శి బానోతు ధర్మ, రైతులు మలకం వెంకటేశ్వర్లు, తెల్లం పాపయ్య, కాలం కోటేశ్వరరావు, తెల్లం రాజేశ్వరరావు, మలకం సతీష్, తెల్లం కృష్ణయ్య, తాటి నరసింహారావు, ఎట్టి బాబు తదితరులు ఉన్నారు.



# ఆగని వర్షం..
# ఆరని భూమి...

- **నేలవారిన పంటలు.. పెట్టుబడి వర్షార్పణం**
- **కూసుమంచి మండలంలో వెయ్యి ఎకరాల్లో పంటనష్టం**
- **ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్న అధికారులు**

**కూసుమంచి, మహా:** ఎడతెరిపి లేని వర్షాలతో రైతు అవస్థలు పాలవుతున్నారు. లక్షల్లో పెట్టుబడి పెట్టి పంటలు సాగు చేసి చేతికందే దశలో పంటలు వర్షాలకు నీటిపాలవుతున్నాయి. ఇప్పటికే వరదల కారణంగా కొంత మేరకు పత్తి, వరి పంటలు జలమయం కాగా ప్రతి రోజు విరామం లేకుండా కురుస్తున్న వర్షానికి పంటలు నేల వారటంతో పాటు కుళ్ళిపోతున్నాయి. తద్వారా రైతులు తీవ్రంగా నష్టపోతారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**పదిరోజులు ఒకటే వానా..**

కూసుమంచి మండలంలో వర్షం ఆగడం లేదు.. పది రోజులు నుంచి ఎడతెరిపి లేకుండా ప్రతి రోజు వర్షం కురుస్తోంది. ఒక్క రోజైనా వరుణుడు విరామం ఇస్తాడేమోనని రైతన్నలు, ప్రజలు ఎదురుచూస్తున్న, కండ్లు కాయలు కాస్తున్నాయే తప్పా వరుణుడు కరుణించటం లేదు. గంట గ్యాఫ్ ఇచ్చినట్లే ఇచ్చి తిరిగి మళ్ళీ వర్షం పడుతోంది. దీంతో భూమి అరడం లేదు.

**నిండు కుండలా చెరువులు..**

గత పది రోజులుగా కూసుమంచి మండలంలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ ఏడాది రికార్డ్ స్థాయిలో ఒక్క రోజు 10సెంటీమీటర్ల వర్షం కురిసింది. దీంతో మండలంలో ఉన్న పాలేరు జలాశయంతో పాటు చెరువులు, కుంటలు, వాగులు పొంగి పోర్లుతున్నాయి. అలుగులు ఉధృతంగా



ప్రవహిస్తున్నాయి. రహదారులపై వరద నీరు ప్రవహిస్తుండటంతో రాకపోకలను నిలిపివేశారు. వారం రోజులు అవుతున్నా రోడ్లపై వరద తగ్గలేదు. రాకపోకలు ప్రారంభం కాలేదు. దీంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

**దెబ్బతింటున్న పంటలు**

కూసుమంచి మండలంలో రైతులు సాగు చేసిన పంటలు పూర్తిగా దెబ్బతినే అవకాశం ఉంది. పదిరోజుల పాటు విరామం లేకుండా కురుస్తున్న వర్షాల వల్ల పంట పోలాల్లో నీళ్ళు నిల్వ ఉండటం వల్ల పంట నేలబారిపోతుంది. కాండం కుళ్ళిపోయే పరిస్థితి కనిపిస్తోంది. తద్వారా పంట పూర్తిగా నష్టం జరిగే అవకాశం లేకపోలేదు.

**వెయ్యి ఎకరాల్లో పంట నష్టం..?**

కూసుమంచి మండలం వరదలు,






వర్షాల కారణంగా ప్రస్తుతం పాక్షికంగా సుమారు ఒక వెయ్యి ఎకరాల వరకు పంట నష్టం జరిగే అవకాశం ఉందని రైతులు భావిస్తున్నారు. సుమారు 200 ఎకరాల వరకు పంటలు పూర్తి స్థాయిలో దెబ్బతిన్నట్లు అధికారులు చెబున్నారు. ఇలాగే మరి కొద్ది రోజులు వర్షం కొనసాగితే పత్తి, వరి, పెసర,కంది, మిర్చి పంటలు ఎర్రబారి, కుళ్ళిపోయే అవకాశం ఉందని చెబుతున్నారు. వరుణదేవుడు కరుణిస్తాడా..? చూడాలి మరీ..



# వరద పరిస్థితిపై ముందస్తు అంచనాకు సీసీ కెమెరాల ద్వారా పర్యవేక్షణ

- 24/7 సీసీ కెమెరాలో పటిష్ట నిఘా
- ఆకేరు, మున్నేరు వద్ద ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం,మహా :** గత సంవత్సర అనూహ్య వరదలను దృష్టిలో పెట్టుకొని ముందస్తు జాగ్రత్తలకు పటిష్ట చర్యలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. సోమవారం కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో ఆకేరు, మున్నేరు ల వద్ద ఏర్పాటుచేసిన సిసి కెమెరా ల పనితీరును పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, గత సంవత్సర అనూహ్య వరదల దృష్ట్యా ముందస్తుగానే వరద పరిస్థితి తెలుసుకొని, సహాయక చర్యలు చేపట్టే విధంగా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఇకపై వరదల గురించి, ముందస్తుగా తెలియడానికి ఆకేరు వాగుకు సంబంధించి తిరుమలాయపాలెం మండలం తిప్పారెడ్డిగూడెం వద్ద, మున్నేరు కు సంబంధించి డోర్నకల్ వద్ద సోలార్ డే అండ్ నైట్ విజన్ కెమెరాలు ఏర్పాటుచేసి, 24/7 గంటలు పర్యవేక్షణ చేయనున్నట్లు తెలిపారు. ఇట్టి కెమెరా లను కలెక్టరేట్ లోని కంట్రోల్ రూమ్, కలెక్టర్ ఛాంబర్ కు అనుసంధానం చేసి, 24 గంటలు నీటి ప్రవాహం ప్రత్యక్షంగా చూస్తూ, ప్రమాద పరిస్థితిని ముందస్తుగా అంచనా వేసి, అవసరమైతే ముంపు ప్రాంతాల ప్రజలను ముందస్తుగా నష్టం వాటిల్లకుండా సురక్షిత ప్రాంతానికి లేదా పునరావాస కేంద్రాలకు తరలి వెళ్లేలా చర్యలు చేపట్టవచ్చన్నారు. ఇట్టి కెమెరా తో అధికారులు తమ మొబైల్ ఫోన్ల ద్వారా పరిస్థితి ని పర్యవేక్షణ చేయవచ్చన్నారు. ఇప్పటికే మున్నేరు, ఆకేరు నదుల పరివాహక ప్రాంతాల సంబంధిత అధికారులతో వర్షం, వరద పరిస్థితిపై సమాచారం ఎప్పటికప్పుడు సేకరిస్తున్నట్లు కలెక్టర్ అన్నారు. సిసి కెమెరాల ఏర్పాటుతో అధికారులు, లష్కర్ తదితర సిబ్బంది క్షేత్రస్థాయిలో ఉంటూ, ప్రమాద పరిస్థితులను ఎదుర్కొనే అవసరం ఉండదన్నారు. ఖమ్మం కాల్వ ఒడ్డు లోని ఇదే తరహా సోలార్ డే అండ్ నైట్ విజన్ కెమెరా ఏర్పాటు చేయనున్నట్లు కలెక్టర్ అన్నారు. నిరంతరం ఆకేరు, మున్నేరు ప్రవాహం, నీటి మట్టం కెమెరాల ద్వారా చూస్తూ, ముంపు ప్రాంతాల ప్రజలకు వరదల వల్ల ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా ఎంతో వెసులుబాటు కలుగుతుందని, అధికారులకు ముందస్తుగా సహాయ చర్యలు చేపట్టుటకు, ప్రజలు సురక్షితంగా ఉండే అవకాశం వుంటుందని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా ఇర్రిగేషన్ డిఇ రమేష్ రెడ్డి, అధికారులు తదితరులు ఉన్నారు.



## అభివృద్ధి పనులకు శంకుస్థాపన

- ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకుంటాం
- మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

**ఇల్లందు, మహా :** ఇల్లందు నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే కోరం కనకయ్య కలిసి శంకుస్థాపన చేశారు. టేకులపల్లి మండలంలోని పలు గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన మంత్రి, ఇల్లందు మండలం మామిడిగుండాల గ్రామ పంచాయతీ పరిధిలోని మెడికుంట–మసివాగు మధ్య నిర్మించబోయే వంతెనకు శ్రీకారం చుట్టారు. అదేవిధంగా ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలో జె.కె. కాలనీలో మినీ స్టేడియం నిర్మాణ పనులకు, సుభాష్‌నగర్ నుంచి లలితాపురం వరకు రహదారి విస్తరణ, సెంటర్ లైటింగ్ పనులకు పునాది వేశారు. ఈ ప్రాజెక్టులు కలిపి సుమారు 11.06 కోట్ల వ్యయంతో చేపట్టబడుతున్నాయి. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ, "ప్రజలకు ఇచ్చిన మాట తప్పకుండా నిలబెట్టుకుంటాం. అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు అందేలా చూస్తాం" అని తెలిపారు. అలాగే, ప్రారంభించిన పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మండల రాము, మున్సిపల్ చైర్మన్లు దమ్మాలపాటి వెంకటేశ్వర్లు, యదలపల్లి అనసూర్యతో పాటు పలువురు నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



# ఆర్గానిక్ శానిటరీ ప్యాడ్స్ వాడడం మేలు : ఎమ్మెల్యే రాగమయి



**సత్తుపల్లి.మహా :** మహిళలు, యువతులు ఏ ఇన్వేషన్స్ వారు అందిస్తున్న ఆర్గానిక్ శానిటరీ ప్యాడ్స్ ను నెలసరి సమయంలో వాడటం మేలని ఎమ్మెల్యే మట్టా రాగమయి అన్నారు. సత్తుపల్లిలోని చెర్రీస్ రెస్టారెంట్లో ఏ ఇన్నోవేషన్స్ మార్కెటింగ్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థను సోమవారం ప్రారంభించారు. అదేవిధంగా ఆ సంస్థ ఆధ్వర్యంలో తొలిసారిగా అందుబాటులోకి తీసుకొచ్చిన వెల్లో విష్ బయో డిగ్రేడబుల్, ఆర్గానిక్ శానిటరీ ప్యాడ్స్ ను సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ జగం అశ్వినితో కలిసి ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ప్రస్తుతం మార్కెట్లో దొరుకుతున్న శానిటరీ ప్యాడ్స్ కు బదులు ఏ ఇన్వేషన్స్ అందిస్తున్న ఆర్గానిక్ ఫ్యాట్స్ ను వాడటం వల్ల ఎలాంటి సైడ్ ఎఫెక్టులు లేకుండా, సౌకర్యవంతంగా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ ఎం రాజేశ్వరరావు, సిడిపిఓ మెహరున్నీసాబేగం, తోట సుజలా రాణి, పలు స్వచ్ఛంద సంస్థల బాధ్యులు కొనకళ్ల సుధారాణి, గాదె నరసింహారెడ్డి, వలపర్ల రవి, ఇనపనూరి రాధాకృష్ణ, కామెర్ల క్రాంతి, జొన్నలగడ్డ రాజు, జంగా సత్యనారాయణ, గట్టె వాసు, కాంగ్రెస్ నాయకులు గాదె చెన్నారావు, దొడ్డ శ్రీనివాసరావు, కమల్ పషా పాల్గొన్నారు.

## నిర్బంధాలతో ప్రజా ఉద్యమాన్ని ఆపలేరు




**నేలకొండపల్లి, ఆగస్టు 18 మహా :** నిర్బంధాలతో ప్రజా ఉద్యమాలను ఆపలేరని ఆమ్ ఆద్మీ పార్టీ ఖమ్మం జిల్లా ఉపాధ్యాక్షుడు పసుమర్తి శ్రీనివాస్ పేర్కొన్నారు. బీసీ రిజర్వేషన్ సాధన కోసం చేపట్టిన చలో రాజభవన్ ముట్టడి కార్యక్రమం కు వెళ్లకుండా పోలీసులు సోమవారం ముందస్తు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు..చలో రాజభవన్ కార్యక్రమం ను విచ్చినం చేసేందుకు పోలీసులతో అరెస్టు చేయించారని అన్నారు. బీసీ బిల్లు పై బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు చిత్తశుద్ధి లేదని అన్నారు. బీసీ రిజర్వేషన్ పై అన్ని పార్టీలు డ్రామాలు ఆడుతున్నాయని ఆరోపించారు. ముందస్తు అరెస్ట్ చేసిన ఆఫ్ నాయకులను వెంటనే బేషరత్ గా విడుదల చేయాలని కోరారు. ఆరెస్ట్ లు అప్రజాస్వామికం అన్నారు. ప్రభుత్వం తీరు మారకపోతే మరింత స్థాయిలో ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు



**ఖమ్మం సిటీ, మహా :** ఖమ్మం నగరంలోని లకారం ట్యాంక్ బండ్ వద్ద నేడు బహుజన రాజ్యాధికార పోరాట యోధుడు, ప్రజాహితకారుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. రాష్ట్ర గౌడ సంఘం ఉపాధ్యక్షులు పోలిస్ వెంకన్న ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పాపన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన వారు రాష్ట్ర, జిల్లా స్థాయి బి.సి., ఎంబీసీ మరియు గౌడ సంఘాల నాయకులు. వీరంతా ఆయన విగ్రహం వద్ద చేరి సర్దార్ పాపన్న పోరాట స్ఫూర్తిని స్మరించారు. సామాజిక న్యాయం కోసం, బహుజన స్వాభిమానం కోసం అణగారిన వర్గాలకు అండగా నిలిచిన నాయకుడిగా సర్దార్ పాపన్న చరిత్రలో నిలిచారని ఈ సందర్భంగా పలువురు వక్తలు గుర్తుచేశారు. ఆయన వీరోచిత గాథను యువత తరతరాలకు చాటిచెప్పాల్సిన అవసరం ఉందని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు రాష్ట్ర, జిల్లా స్థాయి గౌడ సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మహా పత్రిక
ANN తెలుగు

# సత్తుపల్లి ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఏర్పాటు

- అధ్యక్ష, కార్యదర్శులుగా తోట కిరణ్, జమ్ముల రాజేష్ రెడ్డి
- అభినందనలు తెలిపిన ఎమ్మెల్యే రాగమయి దయానంద్

**సత్తుపల్లి, మహా :** సత్తుపల్లి ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం సోమవారం ఏర్పాటైంది. అధ్యక్షుడిగా తోట కిరణ్ (వెలుగు), ప్రధాన కార్యదర్శిగా జమ్ముల రాజేష్ (హెచ్ఎంటీవీ) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. స్థానిక చెర్రీస్ రెస్టారెంట్ మినీ ఫంక్షన్ హాలులో తాజా మాజీ అధ్యక్షుడు మాదిరాజు సుధాకర్ ఆధ్వర్యంలో పూర్వపు అధ్యక్షులు భీమిశెట్టి రఘు రామారావు (రాము), మొహమ్మద్ షైబుద్దీన్ (షైబు), చీనేని బాలకృష్ణ (బాలు), రామిశెట్టి లక్ష్మణరావు సమక్షంలో ఈ ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. కొత్త కార్యవర్గంలో ఉపాధ్యక్షులుగా యనమాల విజయ్, చీపి గంగాధర్, కోశాధికారిగా కాకర్ల జగన్, కొవ్వూరి సాంబశివరావు, సహాయ కార్యదర్శిగా నల్లటి మోహన్, బండి వేలాద్రి, ప్రచార కార్యదర్శిగా కొత్తపల్లి సుధాకర్ గౌరవ సలహాదారులుగా తడికమళ్ల దేవదానం, నరుకుళ్ల రాము, బల్లెం చిరంజీవి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గౌరవాధ్యక్షులుగా సుధాకర్, రాము, షైబూ, బాలు, లక్ష్మణరావు వ్యవహరించనున్నారు.

సత్తుపల్లి ప్రెస్ క్లబ్ కు అధ్యక్షుడిగా ఎన్నికైన తోట కిరణ్ మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు. పూర్వపు అధ్యక్షుల సలహాలు, సూచనలు తీసుకుంటూ జర్నలిస్టుల సంక్షేమం కోసం పాటుపడతానన్నారు. ఈ సమావేశంలో కొర్ర బాలాజీ జీడిమల్ల శ్రీనివాస్ బండారు ఉమా, గోదా విష్ణు బాజీ, మీరా ఓబిలిశెట్టి రామారావు పాల్గొన్నారు.



సత్తుపల్లి ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని పలు రాజకీయ పార్టీల నాయకులు, పట్టణ ప్రముఖులు, అభినందనలు తెలిపారు.

**జర్నలిస్టుల సంక్షేమానికి సహకరిస్తాం - సత్తుపల్లి ఎమ్మెల్యే రాగమయి దయానంద్**

జర్నలిస్టుల సంక్షేమానికి తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. కొత్తగా ఎన్నికైన సత్తుపల్లి ప్రెస్ క్లబ్ కార్యవర్గాన్ని ఎమ్మెల్యే రాగమయి దయానంద్ శుభాకాంక్షలు తెలుపుతూ అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ తోట సుజలరాణి, నాయకులు గాదె చెన్నకేశవరావు దొడ్డా శ్రీనివాసరావు, మొహమ్మద్ కమల్ పాషా పాల్గొన్నారు.

# రైతులకు అవసరమైన యూరియాను తక్షణమే అందించాలి



- భారీ వర్షాలతో పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి
- ఎకరానికి 30వేల రూపాయల పరిహారం అందించాలి
- సీపీఐ(ఎం) పాలేరు నియోజకవర్గ ఇన్చార్జీ బండి రమేష్

**నేలకొండపల్లి, ఆగస్టు 18 మహా:** ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో రైతులకు యూరియా కొరతను నివారించి అవసరమైన యూరియాను తక్షణమే అందించాలని సిపిఐ(ఎం) పాలేరు డివిజన్ ఇంచార్జ్ బండి రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక సిపిఐ(ఎం) కార్యాలయం రావెళ్ల సత్యనారాయణ భవనంలో పార్టీ మండల జనరల్ బాడీ సమావేశం బలుసు ప్రమీల అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన రమేష్ మాట్లాడుతూ ప్రతి ఏటా వ్యవసాయ సీజన్ ప్రారంభమై ఎరువుల కోసం రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రణాళిక బద్ధంగా ముందస్తుగా ఎరువులను సకాలంలో అందించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమవుతున్నాయని విమర్శించారు. ప్రభుత్వాలు రైతుల అవసరాల మేరకు సరఫరా చేయకపోవడంతో పాటు ఉన్న కొద్దిపాటి ఎరువులను సైతం డీలర్లు బ్లాక్ మార్కెట్కు తరలించి కృత్రిమ కొరత సృష్టించడంతో రైతులు అవస్థలు ఎదుర్కొంటున్నారన్నారు. కృత్రిమ కొరతతో బ్లాక్ మార్కెట్లో గత్యంతరం లేక అధిక ధరలకు ఎరువులను కొనుగోలు చేస్తూ అధిక పెట్టుబడులు పెట్టాల్సి వస్తుందని రైతులు వాపోతున్నారన్నారు. రైతుల ఎరువుల డిమాండ్ మేరకు ప్రభుత్వం సరఫరా చేయకపోవడంతో సకాలంలో పంటలకు సరిపడా పోషకా లు అందక పంట దిగుబడులు సైతం తగ్గిపోతున్నాయన్నారు. వ్యవసాయ సాగు పట్ల ప్రభుత్వాలకు సరైన ముం దస్తు ప్రణాళిక లేకపోవడంతో రైతులకు శాపంగా మారుతుందన్నారు. గత కొద్ది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో నేలకొండపల్లి మండలంతో పాటు జిల్లా వ్యాప్తంగా వాగులు, వంకలు, చెరువులు పొంగిపొర్లడంతో ఆయకట్టు కింద సాగుచేసిన వరి పొలాలు నీట మునిగి రైతులకు తీవ్ర నష్టం వాటిల్లిందన్నారు. నీట మునిగిన పంట పొలాలలో అధికారులతో సర్వే చేయించి ఎకరానికి 30 వేల రూపాయల చొప్పున నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. గత యాసంగిలో రైతులు విక్రయించిన ధాన్యానికి క్వింటాకు 500 రూపాయల పెండింగ్ బోనస్ను తక్షణమే అందించాలని కోరారు. అనంతరం స్థానిక పార్టీ కార్యాలయం నుండి పార్టీ కార్యకర్తలు, నాయకులు ఎర్రజెండాలు చేతబట్టి ప్రదర్శనంగా బయలుదేరి పొట్టి శ్రీరాములు సెంటర్ మీదుగా నినాదాలు చేసుకుంటూ తహసిల్దార్ కార్యాలయానికి చేరుకొని ధర్నా చేశారు. అనంతరం యూరియా కొరతను నివారించాలని, క్వింటాకు 500 రూపాయల పెండింగ్ బోనస్ను ఇవ్వాలని, భారీ వర్షాలతో వరదల్లో నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరానికి 30 వేల రూపాయల పరిహారం అందించాలని డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని స్థానిక తహసీల్దార్ బి వెంకటేశ్వర్లకు అందించారు. స్పందించిన తహసిల్దార్ మాట్లాడుతూ రైతుల సమస్యలపై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, షేక్ బషీరుద్దీన్, మండల కార్యదర్శి కెవి రామిరెడ్డి, నాయకులు భూక్య కృష్ణ, మారుతి కొండలరావు, దేగల వెంకటేశ్వరరావు, ఇంటూరి అశోక్, దుగ్గి నరసింహారావు, కె.వి చారి, పెదపాక మల్లేశ్వరరావు, పోతనబోయిన పెరుమాళ్ళు, నరసింహారావు, పచ్చిపాల వెంకటేశ్వర్లు, సామల మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

## సుభాష్ చంద్రబోస్ పోరాట స్ఫూర్తి ని కొనసాగించాలి



**నేలకొండపల్లి, ఆగస్టు 18 మహా :** నేతాజీ సుభాష్ చంద్రబోస్ చూపిన పోరాట మార్గం ను కొనసాగించాలని బీజెపీ మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ పిలుపునిచ్చారు. మండలం లోని చెరువుమాధారంలో చంద్రబోస్ వర్ధంతిని సోమవారం నిర్వహించారు. ఆయన విగ్రహం కు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...దేశ స్వాతంత్ర కోసం భోస్ చేసిన పోరాట స్ఫూర్తి నేటి తరంకు ఆదర్శమని పేర్కోన్నారు. దేశానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మల్లెబోయిన గోవిందరావు, రామకృష్ణ. కొండా హర్షవర్ధన్. దేశబోయిన వేణుబాబు, మూడు రమేష్. సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన గూడేల గోస తీర్చేది ఎవరు

**ఎలకలగూడెం గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ కలేటి నరసింహారావు**



**అశ్వాపురం. మహా :** అశ్వాపురం మండలం. ఎలకలగూడెం గ్రామం లోని ఇసుక వాగు ఇటీవలే కురుస్తున్న భారీ వర్షాలకు ఇసుక వాగు పొంగి ఎలకలగూడెం. వేములూరు. మనుబోతులపాడు . గ్రామాలకు రాకపోకలు స్తంభించాయనీ ఎలుకలగూడెం మాజీ సర్పంచ్ కలేటి నరసింహరావు అన్నారు. ఇసుక వాగు వద్ద స్థానికులతో కలిసి ఆయన మాట్లాడుతూ.. ఈ ఇసుక వాగు పై బ్రిడ్జి మంజూరు కొరకు స్థానిక ప్రజా ప్రతినిధులకు . ఉన్నత అధికారులకు ఎన్ని సార్లు విన్నవించినా ప్రయోజనం లేదు గత 5 సంవత్సరాల క్రితం ఈ వాగులో పడి మృతిచెందిన సంఘటన చోటుచేసుకున్న పట్టించుకున్న వాళ్ళే లేరు . ఈ గ్రామం మారుమూల గిరిజన గ్రామం కావడం తో జ్వరాలు, ప్రసవాలు, వ్యవసాయం పనులు చేసే గోందిగూడెం కొత్తూరు. గోంది గూడెం గ్రామాల్ల వాళ్ళు నిత్యం ఈ వాగు దాటాల్సి వస్తుంది . ఈ గ్రామాల్లో గిరిజనులు ఎన్ని సార్లు విన్నవించినా ఎవరు స్పందించే పరిస్థితి లేదు . స్వతంత్ర వచ్చి 79 సంవత్సరాలు అయినా. 100% గిరిజన జనాభా కలిగిన గ్రామాలు అభివృద్ధి కి నోచుకొని పరిస్థితి. ఇది పూర్తిగా గిరిజనగూడెం స్థానిక శాసన సభ్యులు, ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి గారు. అశ్వాపురం మండలం :క్ష గారు.:ఉక్ష గారు తక్షణమే స్పందించి ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లి బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని గ్రామస్థుల తరుపున వేడుకుంటున్నాం. ఈ కార్యక్రమంలో బుర్కా రమేష్, గ్రామ పెద్దలు బుర్కా నారాయణ కలేటి గోపాలరావు బుర్కా శ్రీను గుమస్తా కొండ్రు సాంబశివ రాజు బుర్కా సర్వేష్ ఎసమ్ విజయ్ తాటి శివాజీ సోడే జస్వంత్ కుంజ వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## గుంతలు బురద మయం.. నడకే నరకప్రాయం



**మధిర మహా :** విద్యార్థిని విద్యార్థులకు ఆ రోడ్డు ప్రజలకు పాఠశాలకు వెళ్లే తల్లిదండ్రులకు చుక్కలు చూపిస్తున్న మధిర మున్సిపాలిటీ పరిధిలోని దిడుగుపాడు ఒకటో వార్డు లోని జిల్లా పరిషత్ స్కూల్ రోడ్డు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ లో భాగంగా గుంటలు తీసి వాటిని పూడ్చి మిగిలిన మట్టిని అదేవిధంగా వదిలి వేయడం వల్ల శుభ్రం చేయకపోవడం వల్ల కురుస్తున్న వర్షాల వల్ల స్థానిక ప్రజలు పాఠశాలలకు వెళ్లే విద్యార్థిని విద్యార్థులు పిల్లల తల్లిదండ్రులు చాలా ఇబ్బందులు పడుతూ వెళ్ళవలసి వస్తుంది కొన్నిచోట్ల జారిపడి గాయాల పాలవుతున్నారు ఈ ఇబ్బందుల నుంచి విముక్తి కల్పించమని స్థానిక అధికారులకు మున్సిపాలిటీ అధికారులకు కాంట్రాక్టర్ లకు ఎన్నిసార్లు విన్నవించినను ఇటువైపు కన్నెత్తి కూడా చూడటం లేదు స్థానికుల ఇబ్బందులు గమనించాలని ప్రజాప్రతినిలను అధికారులను కోరుతున్న మధిర మున్సిపాలిటీ పరిధిలోని దిడుగుపాడు ఒకటో వార్డు ప్రజలు

# జిల్లాలో యూరియా కొరత లేదు

## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



**ఖమ్మం,మహా :** జిల్లాలో సమృద్ధిగా యూరియా అందుబాటులో ఉందని, గత సంవత్సరం కంటే నేటికీ 3250 మెట్రిక్ టన్నుల యూరియా అదనంగా రైతులకు సరఫరా చేసామని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. కలెక్టరేట్ లోనీ తన ఛాంబర్ నుండి టెలి కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాలో యూరియా లభ్యత, సరఫరాపై సంబంధిత జిల్లా, మండల వ్యవసాయ అధికారులు, ఏఈఓలు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, మార్క్ ఫెడ్ అధికారులు, పోలీస్ అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ప్రస్తుతం 2700 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని అన్నారు. జిల్లాలో ఎక్కడా కూడా యూరియా కొరత లేదని, రైతులు అనవసరంగా గందరగోళానికి గురి కావద్దని అన్నారు. రైతులు ప్రస్తుత అవసరాలకు మాత్రమే యూరియా కొనుగోలు చేయాలని అన్నారు. ఎకరం భూమికి బస్తా యూరియా వేయాల్సి వస్తే ఒకేసారి వేయకుండా 15 రోజులలో 2 దఫాలుగా యూరియా చల్లడం ద్వారా మంచి ఫలితాలు వస్తాయని, దీనిపై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల నుంచి రైతుల అవసరం మేరకు మాత్రమే యూరియాను అమ్మేలా చూడాలని అన్నారు. కల్లూరు, తల్లాడ ప్రాంతంలో మరింత మానిటరింగ్ అవసరమని అన్నారు. ఏ.ఈ.ఓ లతో సమన్వయం చేసుకుంటూ లైన్లు లేకుండా సజావుగా యూరియా అమ్మాలని అన్నారు. వ్యవసాయ విస్తరణ అధికారులు తన పరిధిలో రైతులు ఒకేసారి రాకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. రైతులు చెప్పులు లైన్ లో పెడ్తున్నారు అనే పరిస్థితి ఉంటే సంబంధిత సొసైటీ అధికారులపై కఠిన చర్యలు ఉంటాయని, రైతులు నిర్దేశించిన టైంలో వచ్చి 10 నుంచి 15 నిమిషాలలో యూరియా తీసుకొని వెళ్లేలా ఉండాలని అన్నారు. యూరియాను అధికంగా కొంటున్న, తరచుగా కొంటున్న వారిని గుర్తించాలని అన్నారు. సన్న, చిన్నకారు రైతులకు యూరియా బ్యాగుల సరఫరాను ప్రాధాన్యతగా చర్యలు తీసుకోవాలని అన్నారు. యూరియా డైవర్ట్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రతి రోజు యూరియా స్టాక్ వివరాలు అందరికి తెలియజేయాలని అన్నారు. జిల్లాలో ఎక్కడైనా ఒక చోట అధిక సంఖ్యలో రైతులు యూరియా కోసం వస్తే ఇతర ప్రాంతాల నుంచి స్టాక్ తీసుకుని వచ్చి పంపిణీ చేయాలని అన్నారు. జిల్లాలో ఎక్కడ రైతులు ధర్నా చేయాల్సిన అవసరం లేదని అన్నారు. యూరియాకు ప్రత్యామ్నాయంగా నానో యూరియా సేల్ పెంచాలని అన్నారు. యూరియా అందుబాటులో ఉన్న కొంత మంది కావాలని తప్పుడు ప్రచారాలు చేసి రైతులతో ధర్నా చేయించాలని చూస్తున్నారని, అవసరం ఉన్న చోట స్టాక్ కేటాయించి సమస్య రాకుండా చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి పుల్లయ్య,జిల్లా సహకార అధికారి గంగాధర్, అధికారులు, తదితరులు పాల్గోన్నారు.

# అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులు నాణ్యతతో పూర్తి చేయండి

**మధిర, మహా :** మధిర పట్టణ సమగ్ర అభివృద్ధి పనులపై మున్సిపల్ ఉన్నతాధికారులతో డిప్యూటీ ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క మల్లు సోమవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో సమగ్ర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధిర మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులను నాణ్యతతో, వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. డిప్యూటీ సీఎం సూచనల ప్రకారం ప్రతి నెలా ఒకసారి మున్సిపల్ ఇంజనీర్ ఇన్‌చీఫ్ , ప్రతి 15 రోజులకు చీఫ్ ఇంజనీర్ స్థాయి అధికారులు పనులను పరిశీలించాలి. అలాగే వారానికోసారి, పక్షవారాని కోసారి, నెలకొకసారి లక్ష్యాలు నిర్దేశించుకుని డ్రైనేజీ ప్రాజెక్టును పూర్తిచేయాలని భట్టి విక్రమార్క ఆదేశించారు. ప్రజలకు ఈ ప్రాజెక్టు వివరాలు, నిర్మాణ ప్రక్రియ, కలిగే ప్రయోజనాలు తెలియజేయాలని, అవగాహన కార్యక్రమాల్లో స్థానిక వార్డు కౌన్సిలర్లు కూడా భాగస్వాములు కావాలని ఆయన సూచించారు. అమృత్ పథకం కింద జరుగుతున్న అభివృద్ధి పనులు, జాలిమూడి నుంచి మధిరకు తాగునీరు సరఫరా అంశాలపై కూడా డిప్యూటీ సీఎం సమీక్షించారు. ప్రస్తుతం మిషన్ భగీరథ ద్వారా నీరు సరఫరా జరుగుతున్నప్పటికీ, భవిష్యత్తులో అంతరాయాలు రాకుండా జాలిమూడి నుంచి నీటి సరఫరా ప్రణాళికలు సిద్ధం చేశామని ఆయన వివరించారు. మధిర వైకుంఠధామం పనులను కూడా డిప్యూటీ సీఎం సమీక్షించారు. ఆక్రమణదారుల నుంచి భూములు స్వాధీనం చేసుకోవాలని ఇప్పటికే ఆదేశాలు ఇచ్చినట్టు గుర్తుచేస్తూ, హైదరాబాద్ జూబ్లీహిల్స్ వైకుంఠధామం తరహాలో ఆధునిక సౌకర్యాలతో మధిర వైకుంఠధామాన్ని నిర్మించాలని ఆయన స్పష్టం చేశారు. అదేవిధంగా అంబేద్కర్ స్టేడియం పనులు ఒక నెల రోజుల్లో పూర్తి చేయాలని సూచించారు. చెత్తను తప్పనిసరిగా డంపింగ్ యార్డ్‌కు తరలించాలి, రహదారులపై చెత్త కనిపించకూడదని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. వరద నీరు సాఫీగా వెళ్లిపోవడానికి రూపొందించిన డ్రైనేజీ ప్రణాళికలను పరిశీలించారు. మధిర మున్సిపల్ కొత్త భవనం నిర్మాణం, ఎలివేషన్ పనులపై సమీక్ష జరిపారు. అలాగే ట్యాంక్‌బండ్ సహా పట్టణ సుందరీకరణ పనులు పర్యాటక, మున్సిపల్, రోడ్లు%–%భవనాల శాఖల సమన్వయంతో త్వరగా పూర్తిచేయాలని సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో మున్సిపల్ అర్బన్ డెవలప్‌మెంట్ సెక్రటరీ టీ.కె. శ్రీదేవి, పబ్లిక్ హెల్త్ ఇంజనీర్ ఇన్‌చీఫ్ భాస్కర్ రెడ్డి, మధిర మున్సిపల్ కమిషనర్ సంపత్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# గణేష్ మండపాల నిర్వాహకులు నియమ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలి

## - జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్ట్ 18 (మహా) :** జిల్లాలో గణేష్ మండపాల నిర్వహణకు ఉత్సవ కమిటీ సభ్యులు తెలంగాణ పోలీసు శాఖ వారు రూపొందించిన పోర్టల్ పోలీస్ పోర్టల్.టిఎస్ పోలీస్.జిఓవి.ఇన్ లో ధరఖాస్తు చేసుకోవాలని, ఆన్లైన్ ఇన్ఫర్మేషన్ అనేది కేవలం మండపాల నిర్వహణ, మండపానికి సంబంధించిన సమాచారం కొరకు మాత్రమేనని, ఈ సమాచారంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రత మరియు పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడానికి పోలీసులకు సులభంగా ఉంటుందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తెలిపారు. పోలీసు శాఖ ఆన్లైన్ ద్వారానే అనుమతి మంజూరు చేయడం జరుగుతుందని, ఆ తరువాతనే వినా యక మండపాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ మట్టి ప్రతిమలను ఏర్పాటు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

**గణేష్ ఉత్సవ కమిటీలు పాటించవలసిన నియమ నిబంధనలు..**

గణేష్ మండపాల పూర్తి బాధ్యత మండపాల నిర్వహకులదే, ప్రతీ మండపం వద్ద తప్పని సరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి, నిర్దేశించిన సమయానికి నిమజ్జనం పూర్తి చేయాలి, గణేష్ మండపాలు ప్రజా రవాణాకు, ఎమర్జెన్సీ వాహనాలకు, ట్రాఫిక్ నకు ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేసుకోవాలి, మండపం ఏర్పాటు చేసే స్థలం కోసం యజమాని మరియు సంబంధిత శాఖల వారితో అనుమతులు తీసుకోవాలి, మండపాల కమిటీ వివరాలు,బాధ్యత వహించే వారి వివరాలు,ఫోన్ నెంబర్లను మండపంలో ఏర్పాటు చేయాలి, సుప్రీం కోర్టు ఉత్తర్వుల మేరకు రాత్రి 10 గంటల వరకు మాత్రమే స్పీకర్లను వినియోగించాలి, మండపాల్లో మరియు శోభాయాత్ర సమయాల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ డీజేలను ఏర్పాటు చేయరాదు, మండపం వద్ద 24 గంటలు ఒక వాలంటీర్ ఉండే విధంగా చర్యలు తీసుకోవాలి, భక్తుల రద్దీ దృష్టిలో ఉంచుకొని క్యూలైన్లు ఏర్పాటు చేయడంతో పాటు వాలంటీర్లను నియమించుకోవాలి, అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు ముందు జాగ్రత్త చర్యలలో భాగంగా దగ్గరలో ఇసుక మరియు నీటిని అందుబాటులో ఉంచుకోవాలన్నారు.

# అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలి

మండలంలో మంత్రి పొంగులేటి విస్తృత పర్యటన
హారతులతో స్వాగతం పలికిన మహిళలు
8 కోట్ల95 లక్షల రూపాయలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**టేకులపల్లి మహా :** టేకులపల్లి మండలంలో ఎమ్మెల్యే కోరం కనకయ్యతో కలిసి రెవెన్యూ గృహ నిర్మాణ, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సోమవారం విస్తృతంగా పర్యటించారు. మండలంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు ఘనస్వాగతం పలికారు. మహిళలు హారతులతో స్వాగతం పలికారు అనంతరం ముత్యాలంపాడు క్రాస్ రోడ్ వద్ద మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,ఎమ్మెల్యే కోరం కనకయ్య, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ లను కోరం సురేందర్ ఆధ్వర్యంలో గజమాలతో సత్కరించారు. పర్యటనలో భాగంగా మండలంలో 8 కోట్ల95 లక్షల రూపాయలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన నిర్వహించారు. పాత తండ–రాంపురం గ్రామాల మధ్య ఎత్తైన వంతెన నిర్మాణానికి 2 కోట్ల 50 లక్షల రూపాయలతో మంత్రి శంకుస్థాపన చేశారు. తావూర్య తండా – కోక్యతండ గ్రామాల మధ్య గల బీటీ రోడ్డు 1 కోటి 45 లక్షల నిధులతో కుడిన అభివృద్ధి పనికి శంకుస్థాపన చేశారు. పెట్రంచెలక స్టేజి – పెట్రంచెలక గ్రామ ప్రజల ఇబ్బందులు తొలగించడానికి రెండు కోట్ల నిధులతో ఎత్తైన వంతెన నిర్మాణానికి శంకుస్థాపన చేసి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. కిష్టారం గ్రామపంచాయతీ గ్రామస్తులు గ్రామంలో ఎవరైనా మరణించిన వ్యక్తి కర్మకాండలు నిర్వహించడానికి ఎంతో అష్ట కష్టాలు పడుతున్న విషయం ఎమ్మెల్యే కోరం తెలుసుకొని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లడంతో 3 కోట్ల అభివృద్ధి నిధులతో శంకుస్థాపన చేసి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఎమ్మెల్యే కోరం కనకయ్య మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యం లో ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందించడం కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని తమ నియోజకవర్గంపై ప్రత్యేక శ్రద్ధ వహించి అభివృద్ధికి సహకరించినందుకు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ కాంట్రాక్టర్లు నాణ్యతతో వంతెనను నిర్మించాలని వారు సూచించారు. నాణ్యతలేని బ్రిడ్జిలు ఎట్టి పరిస్థితుల్లో నిర్మించవద్దు. అటువంటి వాటికి కాంగ్రెస్ ప్రభుత్వంలో స్థానం లేదని వారు తెలిపారు. టేకులపల్లి మండలం ప్రజలకు ఎమ్మెల్యే కోరం కనకయ్య అండగా వున్నాడుఅని వారు అన్నారు. అభివృద్ధి పనుల్లో ఏ పనికైనా నేను ముందు ఉంటానని వారు తెలిపారు. ప్రజల అవసరాల మేరకు చేయవలసిన రోడ్డు నిర్మాణ పనులకు ప్రతిపాదనలు అందించాలని మంత్రి అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్,ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరం సురేందర్, ఆర్డిఓ మధు , తాసిల్దార్ వీరభద్రం, ఎంపీడీవో మల్లీశ్వరి, డీఎస్పీ చంద్రభాను, మార్కెట్ కమిటీ చైర్మన్ రాంబాబు, సీఐ బత్తుల సత్యనారాయణ, టేకులపల్లి ఎస్సై ఆలకుంట రాజేందర్, బోడు ఎస్సై పి. శ్రీకాంత్, ఆళ్లపల్లి ఎస్సై సోమేశ్వరరావు, ఇల్లందు ఎస్ఐ నాగుల మీరా, ఆత్మ కమిటీ చైర్మన్ బోడా మంగీలాల్, పిఎసిఎస్ చైర్మన్ లక్కినేని సురేందర్రావు,కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఇది గణేష్, మూడ్ సంజయ్, బండ్ల రజిని,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భూక్యా దేవా నాయక్, దల్ సింగ్ నాయక్, ఇస్లావత్ రెడ్యానాయక్, కంభంపాటి శ్రీనివాస్, దళపతి శ్రీనివాస్, లక్కినేని శ్యాంబాబు , మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.